# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం, ఏప్రిల్ 17 2026



## నిబంధనలు విస్మరిస్తున్న పలు

# రైస్ మిల్లులు

### పలు మిల్లుల్లో కనిపించని ఫైర్ సేఫ్టీ పట్టించుకోని ఆయా శాఖల అధికారులు



**బీర్కూర్, ఏప్రిల్ 16( ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలంలో ఉన్న కొన్ని రైస్ మిల్లులలో నిబంధనలను విస్మరిస్తున్నారు. నిబంధనలు పాటించని వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యం వహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలు విస్మరిస్తున్న మిల్లులపై ప్రత్యేక కథనం.

**ఆ మిల్లుల్లో లేని కార్మిక చట్టం, ఎన్వోసి.**

బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాల్లోని పలు రైస్ మిల్లులు ఎన్వోసి పొందలేరనే ఆరోపణలు ఉన్నాయి.

# ప్రభుత్వ పథకాలపై ప్రశంసలు

### ఘనంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక లోభాగంగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సదాశివనగర్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా



## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

### పసుపు రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయంగా పని చేస్తున్నామని వెల్లడి



# రోడ్డు భద్రతే జీవన భద్రత

### అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ - ఘనంగా 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు



**గాంధారి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)**

ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు కచ్చితంగా పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ సూచించారు. గురువారం గాంధారి మండల కేంద్రంలోని హరలే గార్డెన్‌లో కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన

# ప్రజాపాలన ప్రగతి సమావేశం





**రాజంపేట ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రాజంపేట మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను గ్రామాల వారీగా అధికారులు సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకం, రుణమాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని సర్పంచులు, మహిళా సంఘాల మహిళలు అభినందనలు తెలిపారు. అయితే కొంతమంది సర్పంచులు గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీరాజ్ ఏఈలను శాశ్వతంగా నియమించాలనే డిమాండ్‌తో పాటు, వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల సమీకృత కార్యాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలని, నిధులు త్వరితగతిన విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న రోడ్లు, బ్రిడ్జిల పనులను త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను అధికారులు సానుకూలంగా స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్, మండల ప్రత్యేక అధికారి కే. అపర్ణ, ఎంపీడీఓ ఎండి జాబిర్ ఇమాదుద్దీన్, తహసిల్దార్ జానకి, ఐకేపీ ఏపీఎం రాజారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పూర్ణచందర్, వైద్యశాఖ అధికారి విజయ మహాలక్ష్మి, ఏపీఓ శృతి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన సమావేశంలో గ్రామ సమస్యల వినతి



**రాజంపేట, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి సమావేశంలో గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రాజంపేట గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ గ్రామంలో ఉన్న పలు సమస్యలను లిఖితపూర్వకంగా మండల ప్రత్యేక అధికారి కె. అపర్ణకు నివేదిక రూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి జాబీర్ ఇమాదుద్దిన్, కార్యదర్శి అశోక్ కుమార్, ఉప సర్పంచ్ మీరు ఇమ్రాన్ అలీ, వార్డు సభ్యులు దగ్గరి నరేష్, కోతి గంగాధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఇస్రోజీవాడి విద్యార్థి ఘన విజయం

**467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన ప్రీతం**



**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ లోకోటి ప్రకాష్ రావు కుమారుడు లోకోటి ప్రీతం ఇంటర్మీడియట్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. మొత్తం 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి విశేష ఫలితాన్ని నమోదు చేశాడు. చిన్న వయస్సులోనే కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదివిన ప్రీతం ఈ ఫలితాన్ని సాధించడం గ్రామానికి గర్వకారణంగా మారింది. విద్యపై అతని ఆసక్తి, కఠోర శ్రమ ఈ విజయానికి కారణమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ప్రీతం సాధించిన ఈ ఫలితంతో ఇస్రోజీవాడి గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, యువత అతనికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా తండ్రి లోకోటి ప్రకాష్ రావు మాట్లాడుతూ, తన కుమారుడు క్రమశిక్షణతో చదువుతూ ఈ ఫలితాన్ని సాధించాడని, భవిష్యత్తులో మంచి ఇంజనీర్‌గా ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు ప్రీతంను అభినందిస్తూ, అతని విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గృహ అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 16. (ప్రజాజ్యోతి)**

జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. సిద్ధాకర్ , ఇన్‌చార్జ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆర్. రవీందర్ రెడ్డి,అగ్నిమాపక సిబ్బంది కలిసి ఎన్‌జీఓస్ కాలనీని సందర్శించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందు ప్రియా కాలనీవాసులు హాజరయ్యారు. గృహ అగ్నిప్రమాదాల నివారణ, వాటిని సమర్థంగా ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా ఎల్పీజీ గ్యాస్ వంట గది అగ్నిప్రమాదాలు నూనెతో సంభవించే అగ్నిప్రమాదాలపై ప్రత్యేకంగా వివరించారు. “స్టాప్, డ్రాప్ అండ్ రోల్” పద్ధతి, చిన్న అగ్నిప్రమాదాలను నియంత్రించేందుకు బ్లాంకెట్ ఉపయోగించే విధానం వంటి భద్రతా చర్యలను ప్రదర్శించారు. అలాగే ఎల్పీజీ సిలిండర్లను సురక్షితంగా వినియోగించే విధానం, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రాయోగిక సూచనలు అందించారు. కాలనీ నివాసులు చురుకుగా పాల్గొని అగ్నిమాపక శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. అదేవిధంగా ఫైర్ సర్వీస్ వీక్ 2026 సందర్భంగా జిల్లాలోని ఇతర ఫైర్ స్టేషన్ల అధికారులు సిబ్బంది తమ తమ పరిధిలో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్ తెలిపాం

## కంటైనర్ ను ఢీకొన్న ద్విచక్ర వాహనం





**సదాశివనగర్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం మర్కల్ మల్లన్న గుట్ట 44వ జాతీయ రహదారిపై గురువారం ఒక కంటైనర్ వేకిల్ ను వెనక నుండి బైక్ పై వస్తున్న వ్యక్తి కంటైనర్ ను డీకోగా బైక్ పై ఉన్న వ్యక్తికి చిన్నగా గాయాలైనాయి. ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం నాగపూర్ నుండి హైదరాబాద్ వెళ్లే మార్గంలో మర్కల్ మల్లన్న గుట్ట దగ్గర ఒక కంటైనర్ వెహికల్ బ్రేక్ కొట్టగా వెనక నుండి బైక్ పై వస్తున్న వ్యక్తి కంటైనర్ను ఢీకొనగా స్వల్ప గాయాలు అయ్యాయి గాయాలైన వ్యక్తిని అంబులెన్స్ నీ పిలిపించి గవర్నమెంట్ హాస్పిటల్ కామారెడ్డికి ట్రీట్మెంట్ కోసం పంపడం జరిగింది అన్నారు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగలేదన్నారు

## ప్రజా పాలన - ప్రగతి సమావేశం

### ప్రభుత్వ పథకాలపై ప్రశంసలు

బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 16

బీబీపేట మండల కేంద్రంలో గల వాసవి క్లబ్ లో గురువారం జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నా యని తెలియజేశారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలను గ్రామాల వారిగా వివరించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, ఎం పి ఓ అబ్బా గౌడ్,మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, సెక్రటరీ రమేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్,మరియు వివిధ శాఖల అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వివిధ వార్డు సభ్యులు, పుర ప్రముఖులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా 'ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక' సమావేశం

గాంధారి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)

ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా గురువారం గాంధారి మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి అవగాహన సమావేశం ఘనంగా జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) రాజేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై శాఖల వారీగా అధికారులు సమగ్ర వివరాలు అందించారు. ముఖ్యంగా రైతు భరోసా, సన్న వరి బోనస్, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి (ఉచిత విద్యుత్), మహాలక్ష్మి పథకం, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, వడ్డీ లేని రుణాలు, చేయూత పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలు విధానం మరియు అర్హతలపై వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేణుక-సంజీవ్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ బండారి పరమేశ్వర్, మండల ఫోరం అధ్యక్షుడు బిస గణేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్ పాల్గొని ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. అధికారుల తరపున అడిషనల్ డీఆర్డీఓ విజయలక్ష్మి, తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎంఈఓ శ్రీహరి, మండల వ్యవసాయ అధికారి రాజాలింగం,



ఐకేపీ ఏపీఎం ప్రసన్న కుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ, "ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి" అని సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామస్థులు విస్తృతంగా పాల్గొన్నారు.

# గాంధారిలో ఘోరం.. నిప్పులపాలైన జొన్న పంట

గాంధారి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)

గాంధారి మండలంలోని తిప్పారం శివార్లలో గురువారం జరిగిన అగ్నిప్రమాదం ఓ రైతు కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. చేతికొచ్చిన పంట కళ్లముందే కాలి బూడిదవ్వడంతో బాధిత రైతు కన్నీరుమున్నీరవుతున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, తిప్పారం గ్రామానికి చెందిన రైతు మంజ నరేందర్ తనకు చెందిన సుమారు మూడు ఎకరాల పొలంలో జొన్న పంటను సాగు చేశాడు. గురువారం అకస్మాత్తుగా పంట పొలంలో మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రతకు తోడు గాలి వేగం పెరగడంతో మంటలు వేగంగా వ్యాపించి, క్షణాల్లోనే జొన్న పంట దగ్ధమైంది. కుట్ర కోణంపై అనుమానాలు

ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే పంటకు నిప్పు పెట్టి ఉండొచ్చని స్థానికులు ఆరోపిస్తున్నారు. రైతు నరేందర్‌కు నష్టం కలిగించాలనే ఉద్దేశంతో దుండగులు ఈ దారుణానికి పాల్పడ్డారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే పంట ఎక్కువ



భాగం దగ్ధమైంది. లక్షల రూపాయల వ్యయంతో సాగు చేసిన పంట చేతికందే సమయంలో నష్టపోవడంతో బాధిత రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. ఈ ఘటనపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధిత రైతుకు న్యాయం చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# బడ్జెట్ లేకుండా 99 రోజుల ప్రణాళికతో గ్రామాభివృద్ధి సాధ్యమా?

## - ప్రభుత్వాన్ని నిలదీసిన సర్పంచ్ ఆడప శ్యామ్

కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి సమావేశం వేడిగా జరిగింది. గ్రామాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకుండా కేవలం 99 రోజుల ప్రణాళిక ప్రకటించడం ద్వారా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామ సర్పంచ్ ఆడప శ్యామ్ తీవ్రంగా ప్రశ్నించారు.

గురువారం కామారెడ్డి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి అనేది కేవలం ప్రణాళికలతో కాకుండా సరిపడ నిధులతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న 99 రోజుల ప్రణాళికలో గ్రామాల కోసం ప్రత్యేకంగా ఎలాంటి నిధుల కేటాయింపు లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక సమస్యలను పరిష్కరించాలంటే ప్రతి గ్రామానికి ప్రత్యేక బడ్జెట్ ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

గ్రామాల్లో తాగునీటి కొరత, అంతర్గత రహదారుల దుస్థితి, కాలువల నిర్మాణం, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు వంటి అనేక కీలక అంశాలు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, అధికార యంత్రాంగం స్పందన చూపాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కొంతమంది అధికారులను సభ పూర్వకంగా నిలదీసి ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఆలస్యం



చేయడం తగదని, ప్రజా ప్రతినిధుల సూచనలను గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన హెచ్చరించారు. పనుల మంజూరులో పారదర్శకత ఉండాలని, ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మున్నూరు కాపు సంఘ సభ్యులు, యువకులు పాల్గొని గ్రామాల అభివృద్ధి, ప్రస్తుత పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో పాటు తగిన నిధులు కేటాయించాలని, స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సమావేశంలో తీర్మానించారు. చివరిగా, గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమావేశం ముగిసింది.

# వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా పిట్ల లక్ష్మణ్ ఏకగ్రీవ ఎన్నిక



గాంధారి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా ముదెల్లి గ్రామ సర్పంచ్ పిట్ల లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన వడ్డెర సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం నాయకులు అధికారికంగా ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం పిట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సంఘం సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని వడ్డెరల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని పేర్కొన్నారు. పిట్ల లక్ష్మణ్ సర్పంచ్‌గా అందిస్తున్న సేవలను గుర్తించి, సంఘం బాధ్యతలు కూడా ఆయనకే అప్పగించాలని సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం కీలక నాయకులు, వివిధ గ్రామాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిని పలువురు నాయకులు శాలువా వేసి ఘనంగా సత్కరించారు.

# వార్త రాస్తే బెదిరిస్తారా..?

## రిపోర్టర్‌పై పంచాయతీ కార్యదర్శి జులుం

## ఫోన్‌లో దురుసు మాటలు.. జర్నలిస్టుల ఆగ్రహం

గాంధారి, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి)

వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చినందుకు ఓ రిపోర్టర్‌ను మహిళా పంచాయతీ కార్యదర్శి బెదిరించిన ఘటన గాంధారి మండలంలో చర్చనీయాంశమైంది. వార్త రాసినందుకు ఫోన్ చేసి పరుష పదజాలంతో దూషిస్తూ, పోలీస్ కేసులు పెడతానంటూ హెచ్చరించడం పత్రికా వర్గాల్లో ఆగ్రహానికి దారితీసింది. గాంధారి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బుధవారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు గ్రామస్థులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)కు ఫిర్యాదు చేశారు. గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తూ వెంటనే బదిలీ చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో అక్షర టుడే రిపోర్టర్ చిరంజీవి "ఈ కార్యదర్శి మాకొద్దు.. ఎంపీడీఓకు గ్రామస్తుల ఫిర్యాదు" అనే శీర్షికతో వెబ్ మీడియాలో వార్తను ప్రచురించారు. ఈ వార్త ప్రచురణపై ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యదర్శి, రిపోర్టర్‌కు ఫోన్ చేసి దురుసుగా ప్రవర్తించారు. "ఎంత డబ్బు తీసుకుని ఈ వార్త రాశావు..? డబ్బులిస్తే ఏదైనా రాస్తారా..? మీపై పోలీస్ కంప్లైంట్ చేస్తా" అంటూ బెదిరింపులకు దిగినట్లు అక్షర టుడే రిపోర్టర్ తెలిపారు. ప్రజా సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వార్తగా ప్రచురించడం జర్నలిస్టు బాధ్యత అని విలేకరులు పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాల్సింది పోయి, రిపోర్టర్‌ను బెదిరించడం తగదని మండిపడ్డారు. పత్రికా స్వేచ్ఛను అణగదొక్కే చర్యలపై ఉన్నతాధికారులు స్పందించి, సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ లు డిమాండ్ చేశారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

## -- ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

**రామారెడ్డి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజులకు ప్రజాపాలన లో భాగంగారామారెడ్డి మండల కేంద్రంలో 99 రోజుల కార్యాచరణ గురువారం రామారెడ్డి ముదిరాజ్ కళ్యాణ వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కేంద్రంలోని వివిధ శాఖల అధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల అధికారులకు ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు.

గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్,ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

అనంతరం సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీసం సుమారు తమ గ్రామ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు.

రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు, ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు.

అనంతరం మండల సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో



మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ లాంటి పేదలకు ఇల్లు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

**గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ..!**

ఉపాధి హామీ పనులపై మండిపడ్డారు. చాలా రోజుల నుండి పనులు చేస్తున్న లబ్ధిదారులకు డబ్బులు సరైన సమయానికి చెల్లించడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులకు వెల్లడించారు. అదేవిధంగాఇందిరమ్మ ఇండ్ల విషయంలో పార్శికతో కూడిన విషయాలు ఇమిడి ఉన్నాయని ఉన్నాయని అన్నారు. లబ్ధిదారుడు అవసరమైన మేరకు ఇసుకను స్వయంగా కొనుగోలు చేసినా కూడా ఫైన్ లు వేయడం, చలాన్లు కట్టడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. ఇదే క్రమంలో ఇందిరమ్మ ఇళ్లకు కమిటీ సభ్యులే ముఖ్యమా లేక నూతనంగా ఏర్పడిన పాలకవర్గా సభ్యులు ముఖ్యమా అనే విషయంపై అనుమానాలు రేకెత్తించాయి ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టంగా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ప్రభుత్వం నూతన పాలకవర్గం కు బాధ్యతలు అందించాల్సిన అవసరం ఉందని ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు అధికారులకు విన్నవించారు. కొనుగోలు చేసిన ఇసుకకు కూడా అడ్డంకులు ఎందుకు అని మండిపడ్డారు. కామారెడ్డి నుండి 30 కిలోమీటర్ల వరకు ఎలాంటి పర్మిషన్ లేకుండా టిప్పర్లు లేదా లారీల ద్వారా కొనుగోలు చేసిన బిల్లుపై రవాణా చేసుకునే సదుపాయం కలిగి ఉండి కూడా దౌర్జన్యంగా జరిమానాలు వేయడం లాంటిది తలెత్తుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీ ఓ ధర్మారెడ్డి, రెవిన్యూ శాఖ

వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్ లు, ఐకెపి సిబ్బంది డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సమావేశం

## -గ్రామాభివృద్ధికి ప్రభుత్వ పథకాలే బలమైన పునాది

## - ఎంపీడీఓ ఎఫ్‌సీ భా రాణి

**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 16 (ప్రజాజ్యోతి):**

గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు చేరేలా చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం భాగంగా కామారెడ్డి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి అవగాహన సమావేశం అత్యంత వైభవంగా, విశేష ప్రజాభిమానంతో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఎఫ్‌సీ భా రాణి అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల నుంచి భారీగా వచ్చిన ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేశారు. సమావేశం ప్రారంభంలోనే ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రాముఖ్యతను అధికారులు వివరించి, గ్రామ స్థాయిలో అమలవుతున్న పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, నిరుపేదలు వంటి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా రూపొందించిన పథకాలపై శాఖల వారీగా సమగ్రంగా వివరించడం జరిగింది. ప్రత్యేకంగా రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం, సన్న వరి రైతులకు ప్రోత్సాహకంగా అందించే సన్న వరి బోనస్, పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించే కొత్త రేషన్ కార్డులు, గృహ రహితులకు ఆశ్రయం కల్పించే ఇందిరమ్మ ఇళ్లు, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ అందించే గృహ జ్యోతి పథకం, మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పడే మహాలక్ష్మి పథకం, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీలు, వడ్డీ లేని రుణాలు, వృద్ధులు, దివ్యాంగులకు చేయూత పింఛన్లు, పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థిక సహాయం అందించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల అమలు విధానం, అర్హతలు, లబ్ధిదారుల ఎంపిక విధానం, దరఖాస్తు ప్రక్రియలపై అధికారులు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని గ్రామాల్లో రేషన్ కార్డుల మంజూరు, గృహ పథకాల ఎంపికలో జాప్యం జరుగుతోందని సూచిస్తూ, అధికారులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. అదే విధంగా ప్రజల నుంచి వచ్చిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి అవగాహన పెంపొందించారు. సభలో ఎంపీడీఓ ఎఫ్‌సీ భా రాణి మాట్లాడుతూ, "ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు దగ్గర కావడమే కాకుండా, గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడానికి ఇది ఒక వేదికగా నిలుస్తోంది. ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా పారదర్శకంగా లబ్ధులు అందించాల్సిన బాధ్యత మనందరిది. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుంది" అని అన్నారు. అదేవిధంగా, గ్రామాల్లో అవగాహన లోపం కారణంగా అనేక మంది అర్హులు పథకాల లబ్ధి పొందడం లేదని, అందువల్ల సర్పంచులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమకు అర్హత ఉన్న పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఈ సుభాష్, తహసీల్దార్ హేమా బిందు, ఎంఈఓ ఎల్లయ్య, మండల ఎంపీఓ త్రివేద్, వ్యవసాయ అధికారి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖలకు సంబంధించిన పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేశారు.

ఈ అవగాహన సమావేశం ద్వారా ప్రభుత్వ పథకాలపై గ్రామస్థుల్లో చైతన్యం పెరిగి, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ఈ కార్యక్రమం కీలక మలుపుగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.



# డిజిటల్ విద్య లో బీబీపేట విద్యార్థుల ప్రతిభ

## ఖాన్ అకాడమీ సర్టిఫికెట్ లు సాధించిన 52 మంది విద్యార్థులు



**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 16**

బీబీపేట మండల కేంద్రంలో గల తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన 52 మంది విద్యార్థులకు గురువారం రోజున ఖాన్ అకాడమీ డిజిటల్ సర్టిఫికెట్ లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి ఈ ప్రశంసా పత్రాలను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో 60 నిమిషాలకు పైగా నిరంతరంగా డిజిటల్ ప్లాట్ ఫామ్ పై శిక్షణ పొందడమే కాకుండా, గణితంపై నైపుణ్యం చూపి విజయవంతంగా పూర్తి చేసినందుకు ఇట్టి గుర్తింపు లభించిందని అభినందించారు. ముఖ్యంగా విద్యార్థులను ఈ దిశగా ప్రోత్సహించి, మరియు వారికి నిరంతరం దిశా నిర్దేశం చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయుల చొరవ మరియు ప్రభుత్వం కల్పించిన విద్యా వనరుల వల్ల గ్రామీణ విద్యార్థులు నేడు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడుతున్నారని ఆయన కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్న కలెక్టర్

**రామారెడ్డి ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట్ గ్రామంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించనున్నారని ఈ కార్యక్రమానికి రైతులందరూ సకాలంలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తహసిల్దార్ ఉమలత తెలిపారు. అదేవిధంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని తద్వారా రైతులకు మేలు జరుగుతుందని లేనిపక్షంలో దళారులను నమ్మి మోసపోవద్దని పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

# తెలంగాణ జాగృతిలో పలువురి చేరిక



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్16(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద, వదలపర్తి గ్రామాల నుంచి పలువురు నాయకులు తెలంగాణ జాగృతిలో చేరినట్లు నాగిరెడ్డిపేట్ తెలంగాణ జాగృతి అధ్యక్షుడు సుభాన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వదలపర్తి గ్రామజాగృతి అధ్యక్షులు ఆంజనేయులుగా,మాల్తుమ్మెద గ్రామ జాగృతి యువ అధ్యక్షులుగా సాయిబాబా,బిసి సెల్ అధ్యక్షులుగా వెంకటరాములు,మాల్తుమ్మెద ఎస్సి సెల్ అధ్యక్షులుగా ప్రవీణ్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. అలాగే నాగిరెడ్డిపేట్ మండల పద్మశాలి జాగృతి అధ్యక్షుడిగా ప్రవీణ్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంపత్ గౌడ్ జాగృతి కండువా కప్పి సాధారంగా అహ్వానించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు జాగృతి బలోపేతానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాగారెడ్డి,నాగిరెడ్డిపేట్ ఎస్సి సెల్ అధ్యక్షుడు శ్రీను, యూత్ ప్రెసిడెంట్ ఖలీల్ నాయకులు సిద్ధిరాములు ఎజాస్, యాదగిరి,జాకీర్,బలరాం,విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరిగతిన పూర్తిచేయాలి

## -మండల ప్రత్యేక అధికారి సురేందర్

**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్16(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లోని లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరిగతన పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సురేందర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలంలోగల వివిధ శాఖల అధికారులు పాల్గొని వారి వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో గల సమస్యలను అధికార దృష్టికి తీసుకురాగా,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండడం వల్ల తాగునీటి సమస్య విద్యుత్ సమస్యలు గ్రామాల్లో లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి సురేందర్ అధికారులకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరిగతిన పూర్తి చేసుకునేల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు స్థోమత లేని లబ్ధిదారులకు ఏజెన్సీ ద్వారా ఇల్లు కట్టించి



ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.కావున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,తహశీల్దార్ రాజేశ్వర్,వివిధ శాఖల అధికారులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో అగ్నిప్రమాదం. 6. లక్షల నష్టం

**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 16..**
బోధన్ పట్టణంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఓ ఆయిల్ షాపులో గురువారం తెల్లవారుజామున హద్దు ప్రమాదం సంభవించింది ఒక్కసారి గా మంటలు తిలరేగడంతో స్థానికులు అద్దిమాపక సిబ్బందికి సమాచారం అందించారు తోడు ఆయిల్ విలువలు ఉండడంతో మంటలు ఎగిసిపడుతున్నాయి ఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటను ఆర్పేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు

## బోధన్ ఇందిరమ్మ ఇళ్లకు అందని ఇసుక. ఆగుతున్న ఇల్లు..



**ప్రజా జ్యోతి బోధన్ా ఏప్రిల్ 16..**
బోధన డివిజన్లోని 45. రోజులుగా తీవ్రమైన నిర్మాణరంగం పూర్తిగా ఆగిపోయింది ఇసుక వాహనం యాప్ పనిచేయకపోవడంతో ఇటు ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు మరియు ప్రైవేటు వ్యక్తుల ఇసుకరాక ఇల్లు నిర్మాణం కట్టడం ఆగిపోతుంది అక్రమ రవాణా కట్టడి చేసిన సామాన్యులకు సక్రమంగా ఇసుక దొరకపోవడం ఇసుక ధరలు భారీగా పెరిగిపోయాయి పనులు లేక నిర్మాణ కూలీలు రోడ్డున పడుతున్నారు జిల్లా యంత్రాంగం స్పందించి వెంటనే ఇసుక సరఫరా చేయాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సిర్నాపల్లి సర్పంచ్ అనిత

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి)ఏప్రిల్ 16**
ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి, కేకే తండా గ్రామాలలో ఏపిఎం సునీత ఆధ్వర్యంలో గురువారం కొనుగోలు కేంద్రాలను ఐకెపి మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది, ప్రతి ఒక్కరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వారి ధాన్యాన్ని ఏ గ్రేడ్ 2389 బి గ్రేడ్2369 ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధరకే విక్రయించుకోవాలని సూచించారు, దళారుల మాటలు నమ్మి అసలుకే మోసపోవద్దని హెచ్చరించారు, రాష్ట్ర ప్రభుత్వం రైతులని రాజులుగా చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని అందుకు అనుగుణంగానే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రతి గ్రామ గ్రామాన ఏర్పాటు చేస్తుందని సిర్నాపల్లి సర్పంచ్ అనిత సాయి కృష్ణ, ఉప సర్పంచ్ కమ్మరి సుదర్శన్ వెల్లడించారు, ఈ మేరకు గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం తో కలిసి గురువారం ప్రారంభించారు, మహిళా సంఘ డ్వాక్రా అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి కరుణ చుక్కబట్ల గౌతమి, వకీల్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు



## బోధన్ ఉద్యోగుల హక్కుల పోరాటాలకు సిద్ధం కావాలి- టీఎన్జీవోస్...



**ప్రజా జ్యోతి బోధన్ ఏప్రిల్ 16..**
బోధన్ పట్టణంలోని ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిర్వహించే పోరాటాలకు సిద్ధం కావాలని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు ఏకగ్రీవంగా ఎన్నికైన టి ఎన్జీవోస్ బోధన్ యూనిట్ అభినందన సభ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు రానున్న కాలంలో ఉద్యోగుల పెండింగ్లో ఉన్న సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు

# చిరుత పులి సంచారం

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 16
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో మల్లన్న గుట్ట వద్ద పులి సంచారం వివరాల్లోకి వెళితే ఎల్లరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మద్దికుంట నరసయ్యకు మల్లన్న గుట్ట ప్రాంతంలో వ్యవసాయతలు ఉంది ప్రతిరోజు లాగే భీమవరం కూడా ఆయన దూరం లేపడానికి తీసుకెళ్లి అక్కడే కట్టేసి ఇంటికి వెళ్లాను గురువారం ఉదయం తిరిగి వెళ్లి చూడగా దూడ మృతి చెందిన స్థితిలో కనిపించింది. సమాచారం అందుకున్న అడవి శాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. దూడలు చిరుత పులి వేటాడినట్లు నిర్ధారించారు అనంతరం పశు వైద్యులను పిలిపించి పంచదామ నిర్వహించారు. నష్టపరిహారం చెల్లింపుల కోసం పై అధికారులకు నివేదిక పంపినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బట్ తెలిపారు. రావాసులు అప్రమత్తంగా ఉండాలని అడిగే ప్రాంతాలకు ఒంటరిగా వెళ్ళవద్దని అధికారులు సూచించారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన నెలకొన్నాయి. అధికారులు చిరుత కదిలికలపై నిఘా పెట్టినట్లు రవి మోహన్ బట్ తెలిపారు



## దూపల్లి లో ముందస్తు బడిబాట కార్యక్రమం.



**రెంజల్, ఏప్రిల్ 16(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలం దూపల్లి గ్రామంలో ప్రజా పాలన లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు అందరూ కలసి ఉదయం 7 గంటల నుండి గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రైవేట్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనే ఉద్దేశ్యం తో "ముందస్తు బడిబాట" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలియజేసారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో నీ విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది.తల్లిదండ్రుల నుండి మంచి స్పందన వచ్చిందని ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమము లో పిఆర్ టీ యూ అధ్యక్షులు టి.సోమ లింగం గౌడ్,ఉపాధ్యాయులు బి వెంకటలక్ష్మి ,కృష్ణ, ప్రభాకర్, రాజేశ్వర్, రాములు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత, సురేష్, రాధా పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతోమహిళ మృతి.



**నవీపేట్: (ప్రజా జ్యోతి).**
మండలంలోని జన్నేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి వయసు 46 సంవత్సరాలు గురువారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో బోరు స్టార్టర్ స్టార్ట్ చేసే క్రమంలో విద్యుత్ షాక్కు గురవగ ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగిందని ఎస్సై తెలిపారు. మృతురాలికి కుమారుడు మరియు కూతురు కలదని కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు.
29